గంభీరావుపేట: తహసీల్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

వీర్నపల్లి: మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ముస్తాబాద్: తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రైతన్నకు అండగా బీఆర్ఎస్

- ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు
- అందరికీ మాఫీ చేసేవరకు పోరాటం చేస్తామని వెల్లడి

రైతన్నలకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. రుణమాఫీపై సర్కారు చేస్తున్న మోసాలను ఎండగట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెట్టి రుణమాఫీకి మంగళం పాడుతుండడంపై కన్నెర్రచేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టింది. రూ.2లక్షల లోపు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించింది. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల తోపాటు మండల కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు కార్యకర్తలు పాలాభిషేకం చేయగా, రైతులకు మేమున్నామంటూ భరోసా కల్పించింది.

- రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ)

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలోని మానేరు వంతెనపై బైఠాయించి ప్లకార్డులతో ధర్నా చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, నాయకులు

గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట/సిరిసిల్ల రూరల్ /ముస్తాబాద్/సిరిసిల్ల టౌన్/ వీర్నపల్లి, ఆగస్టు 22: అర్హులైన రైతులందరికీ ₹2లక్షల లోపు రుణాలు మాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. షరతులు లేకుండా అందరికీ రుణాలు మాఫీచేసే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు. తర్వాత తహసీల్ కార్యాలయాల్లో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

- జిల్లా కేంద్రంలోని చంద్రంపేట చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి ధర్నా చేశారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. రోడ్డు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలను మెసం చేసిన నాయకుడు రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. మంత్రులు సైతం ఆయన బాటలోనే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ప్రచారం కొండంత.. పని చేసేది గోరంత.. అని ఆరోపించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

- గంభీరావుపేలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి–సిద్దిపేట ప్రధాన రహదారిపై నాయకులు, రైతులు ధర్నా చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. అనంతరం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, వినతి పత్రం అందించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్ రెడ్డి, కమ్మరి రాజారాం, గంధ్యాడపు రాజు, వెంకటియాదవ్, కొత్తింటి హన్మంతరెడ్డి, ఎర్రం అంజిరెడ్డి, ఎడబోయిన రాజు, మెండె సుమన్, వెంకటస్వామిగౌడ్, గోగు లింగం యాదవ్, బాల్యానాయక్, శేఖర్‌గౌడ్, గడ్డి హరీశ్, ఎగదండి స్వామి, ఎల్లాగౌడ్, కమటం రాజేందర్, చెవుల మల్లేశం, వహీద్, హన్మాండ్లు, మహేందర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

- ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్లు గుండారపు కృష్ణారెడ్డి, ఉచ్చిడి మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎడ్ల సందీప్, నాయకులు అందె సుభాష్, కుంబాల మల్లారెడ్డి, గుళ్లపల్లి నర్సింహారెడ్డి, రైతులు ఉన్నారు.

- తంగళ్లపల్లి మండలంలో మానేరు వంతెనపై సిరిసిల్ల–సిద్దిపేట రహదారిపై బీఆర్ఎస్ నాయకులు బైఠాయించి రాస్తారోకో చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ, రైతులందరికీ వడ్డీతో సహా అంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా వెంటనే ఇవ్వాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ ఎంపీపీ పడిగెల మానస, పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, నాయకులు పబ్బతి విజయేందర్‌రెడ్డి, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, మాట్ల మధు, వలకొండ వేణుగోపాల్‌రావు, పడిగెల రాజు, కోడి అంతయ్య, అవధూత మహేందర్, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, రవీందర్, అబ్బాడి అనిల్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, రాంరెడ్డి, కుంటయ్య, ఆంజనేయులుగౌడ్, మోహన్‌రెడ్డి, భాస్కర్, బియ్యాల కొండల్‌రావు, జక్కుల రవీందర్, నరేశ్, రమేశ్, భిక్షపతి, పర్కపల్లి తిరుపతి, అనిల్, బాలయ్య, తిరుపతిరెడ్డి, పరశురాములు, దొంతినేని చంద్రారావు, శ్యాగ దేవేందర్, దుర్గాప్రసాద్ ఉన్నారు.

- ముస్తాబాద్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు బొంపల్లి సురేందర్‌రావు, మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావు, అక్కరాజు శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి, నాయకులు సురేందర్‌రావు, విజన్న, బత్తుల అంజన్న, యాది మల్లేశ్, కొమ్ము బాలయ్య, నరసింహారెడ్డి, సంతోష్‌రావు, రమేశ్ రెడ్డి, చెవుల మల్లేశ్, గన్నోళ్ల సుమతి, మనోహర్, శీలం స్వామి, శ్రీనివాస్, సంతోష్ రావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

- వీర్నపల్లిలో పార్టీ శ్రేణులు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. రైతులందరికీ ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, మాజీ జడ్పీటీసీ గుగులోత్ కళావతి, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు చాంద్‌పాషా, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్, నాయకులు శ్రీరాంనాయక్, రవి, శేఖర్, తిరుపతి, దేవరాజు, నాగరాజు, తులసీరాం, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హామీలతో కోటలు కడుతున్నరు

- 'ఆది' మాటిస్తున్నా.. ఆచరణలో శూన్యం
- అందరికీ రుణమాఫీ చేయాలి
- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- తెలంగాణచౌక్ వద్ద పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి ధర్నా

వేములవాడ పట్టణంలో రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, ఆగస్టు22: కాంగ్రెస్ ప్రభుత్వం హామీలతో కోటలు కడుతున్నదని.. రుణమాఫీపై స్పష్టత లేకుండా రైతులను ఇబ్బందిపెడుతున్నదని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం రైతులతో కలిసి వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ధర్నా చేపట్టారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ, రైతు రుణమాఫీ కోసం ముందుగా ₹49వేల కోట్లు అవుతుందని ప్రకటించిన ప్రభుత్వం.. తీరా మీడియా సమావేశాల్లో ₹40వేల కోట్లు అని.. క్యాబినేట్ మీటింగ్‌లో ₹31వేలకోట్లు అవుతుందని స్పష్టత లేకుండా చెబుతున్నారన్నారు. తీరా బడ్జెట్‌లో ₹25వేల కోట్లు పెట్టి.. చివరకు ₹17,934 కోట్లు విడుదల చేసి, ప్రస్తుతం రైతుల ఖాతాలో ₹7,500కోట్లు మాత్రమే జమ చేశారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీలు ఇస్తున్నారే తప్పా.. ఆచరణలో పెట్టింది శూన్యమని మండిపడ్డారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీ మాజీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, పీఏసీఎస్ చైర్మన్లు ఏనుగు తిరుపతిరెడ్డి, బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, కిషన్‌రావు, తిప్పని శ్రీనివాస్, కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, మండలాధ్యక్షులు సత్తిరెడ్డి, మ్యాకల ఎల్లయ్య, గొస్కుల రవి, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, నాయకులు పోలాస నరేందర్, వెంగల శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, రవికుమార్, అజిత్ రావు, చంద్రయ్యగౌడ్, గంగం స్వరూప, ఏశ తిరుపతి, గడ్డం హన్మాండ్లు, డప్పుల అశోక్, నీలం శేఖర్, కొండ కనుకయ్య, నర్సయ్య, రమేశ్‌రావు పాల్గొన్నారు.

రౌడీషీటర్లపై నిఘా ఉంచాలి

- కేసుల్లో శిక్షల శాతం పెంచాలి
- ఎస్పీ అఖిల్ మహాజన్

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, ఆగస్టు 22: జిల్లాలో రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని.. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల్లో శిక్షల శాతం పెంచాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. జిల్లాలోని రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి, కఠినంగా వ్యవహరించాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని బైండోవర్ చేయాలన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. గణేశ్ నవరాత్రోత్సవాల్లో డీజేలపై కఠినంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తే సీజ్ చేయాలని ఆదేశించారు. గంజాయి, గుడుంబా, పీడీస్ రైస్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. ఇక్కడ ఏఎస్పీలు శేషాద్రినీరెడ్డి, చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, మురళీకృష్ణ, సీఐలు, ఎస్ఐలు, తదితలు ఉన్నారు.

వస్తువుల వేలం

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 22: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్‌లో గల 17 వ పోలీస్ బెటాలియన్‌లో ఈ నెల 27న పాత వస్తువుల వేలం నిర్వహిస్తున్నామని కమాండెంట్ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెటాలియన్‌లోని పాత పరుపులు, ఇనుప మంచాలు, వుడ్ సామగ్రి, ప్లాస్టిక్ టేబుల్స్, కుర్చీలను వేలం వేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఉదయం 10.30గంటలకు బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌లో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నంబర్‌ను (8712657570) సంప్రదించాలని సూచించారు.

'మోడల్' టీచర్ల ఆందోళన

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 22: మోడల్ స్కూల్ టీచర్ల ఆందోళనలు కొనసాగుతున్నాయి. గురువారం తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని మోడల్ స్కూల్‌లో భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, ట్రాన్స్‌పార్మర్లు, బదిలీలు చేపట్టాలని నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేశ్, టీచర్లు చంద్రశేఖర్, బాలరాజు, అంజయ్య, శోభారాణి, రేణుక,జ్యోతి,సరిత, ప్రభాకర్, శివకుమార్‌రెడ్డి, కవిత, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, జిశ, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217
WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పూర్తి చేయాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- కలెక్టరేట్‌లో అధికారులకు శిక్షణ

బోయినపల్లి: పాఠశాలలో అధికారులు, నేతలతో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, ఆగస్టు 22: జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, వాటిని పూర్తి చేసే విధానం, యాప్‌లో వివరాల నమోదు వివరాలపై సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో శిక్షణ కార్యక్రమం చేపట్టగా, కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 42,941దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 31లోగా పూర్తి చేయాలని సూచించారు. కలెక్టరేట్, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇక్కడ డీటీసీపీవో అన్సారి, రూరల్ నోడల్ ఆఫీసర్, వీటీడీఏ సీపీవో రాజ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీబేగ్ ఉన్నారు.

వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

బోయినపల్లి, ఆగస్టు 22: స్తంభంపల్లి గంజివాగుపై వంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. గురువారం ఆయన బోయినపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు జడ్పీ పాఠశాలను తనిఖీ చేశారు. బోయినపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షల గది, ఫార్మసీ, లేబర్ గదిని పరిశీలించారు. ఓపీ రిజిష్టర్‌ను పరిశీలించి.. రోజుకు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు.. ఎంతమందికి పరీక్షలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోయినపల్లి జడ్పీ పాఠశాలను తనిఖీ చేశారు. సమస్యలను పరిష్కరించి, పాఠశాలను నూతన విద్యా భవనంలోకిమార్చాలని డీఈవో రమేశ్‌కుమార్‌ను ఆదేశించారు. అనంతరం స్తంభంపల్లి గంజి వాగుపై నిర్మిస్తు న్న వంతెన పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో జాప్యం చేయవద్దని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇక్కడ డీఈవో రమేశ్‌కుమార్, ఎంపీడీవో జయశీల, ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్, అధికారులు ఉన్నారు.

కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట, ఆగస్టు 22: అనంతగిరి శివారులోని అన్నపూర్ణ ప్రాజెక్టుకు బహుబలి మోటార్ల ద్వారా రోజుకు 6,440క్యూసెక్కుల కాళేశ్వరం జలాలను ఎత్తిపోస్తున్నట్టు ఏఈ సమరసేన తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర (మిడ్‌మానేరు) ప్రాజెక్టు నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా తిప్పాపూర్ పంప్‌హౌస్‌లోకి గోదావరి జలాలు రాగా, బహుబలి మోటార్ల ద్వారా అన్నపూర్ణలోకి ఎత్తిపోస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1.25టీఎంసీలు నిల్వ ఉండగా, సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్‌కు గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు.

ఎస్సారార్‌లో 17.08టీఎంసీలు నిల్వ

బోయినపల్లి, ఆగస్టు 22: శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో 27.54టీఎంసీలకు గానూ గురువారం 17.08 టీఎంసీలు నిల్వ ఉన్నట్టు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రీ పంప్‌హౌస్ నుంచి వరద కాలువ ద్వారా 6,410క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 110 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో వెళ్తున్నట్టు చెప్పారు.

వివాహ వేడుకలకు హాజరు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు22: పట్టణంలో పలు వివాహ వేడుకలకు మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు చక్రపాణి, అర్బన్‌బ్యాంక్ వైస్‌చైర్మన్ మురళి, రామ్మోహన్, కౌన్సిలర్ సత్యనారాయణ ఉన్నారు.

బాల్యమిత్రుల ఔదార్యం

చందుర్తి, ఆగస్టు 22: మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి గణేశ్ కొద్ది రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో బాధిత కుటుంబాన్ని పూర్వ విద్యార్థులు (1996–97 లో ఎస్సెస్సీ బ్యాచ్) గురువారం పరామర్శించారు. వారి వంతుగా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 22: చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముందుగా పాఠశాలలో కలియతిరిగి వంట శాల, భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మా ట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో మందుకు సాగాలన్నారు. మహిళలు, విద్యార్థినులపై అఘాయిత్యాలు, బాల్య వివాహాల నివారణ, వేధింపులు, ఇతర సమస్యల పరిష్కారం కోసం పోలీస్‌శాఖ, న్యాయ శాఖను సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇక్క డ ఏజీపీ కీసరి శ్రీనివాస్, న్యాయవాది ఆడె పు వేణు, డిప్యూటీ టీగల్ ఎడ్ కౌన్సిలర్ మల్లేశ్‌యాదవ్, సీనియర్ న్యాయవాది శ్రీనివాస్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

సీఎంను కలిసిన రాంరెడ్డి

సీఎంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రాంరెడ్డి

వీర్నపల్లి, ఆగస్టు22: ఐపీఎస్‌గా హైదరాబాద్‌లోని సీఎంఎస్‌లో ఎస్పీగా పని చేస్తున్న భూక్యా రాంరెడ్డి ఎంపికైన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం ఆయన సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందించి, ఐపీఎస్‌గా తన నియమకానికి సహకరించినందుకు రాం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్‌ను సందర్శించిన అధికారులు

సిబ్బందితో మాట్లాడుతున్న డీటీ సత్యనారాయణ

'నమస్తే' కథనానికి స్పందన

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22: దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ డార్మెటరీలో విద్యార్థినులపై బుధవారం ఎలుకలు దాడిచేశాయి. ఈ క్రమంలో 'ఎలుకలు కొరుకుతున్నయ్' శీర్షిక నమస్తే తెలంగాణలో గురువారం ప్రచురితమైన కథనానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు డీటీ సత్యనారాయణ గురువారం పాఠశాలను సందర్శించి ఎలుకల బెడదపై వివరాలు సేకరించారు. పాఠశాల, హాస్టల్ ఆవరణలో ఉన్న పొదలు, గడ్డి, చెత్తను తొలగించాలని సూచించారు. తహసీల్దార్ రామచంద్రం సైతం హాస్టల్‌కు వెళ్లి విద్యార్థినుల సమస్యలు తెలుసుకున్నారు. బీఆర్ఎస్‌వీ సీనియర్ నేత సింగారం దేవరాజు, బీఎస్ఎఫ్ నేత లింగాల సందీప్, బొడ్డు కర్ణాకర్ హాస్టల్‌ను సందర్శించారు. వారితో హాస్టల్‌లో గల సమస్యలపై విద్యార్థినులు మొర పెట్టుకున్నారు. హాస్టల్‌లో ఉన్న అపరిశుభ్రత, పొదలను తొలగించాలని చూడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఇక్కడ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సురేశ్‌చంద్ర, వైస్‌ప్రిన్సిపాల్ హేమలత, వార్డెన్ రమ్య, ఏఎన్ఎం సుజాత, విద్యార్థి సంఘం నాయకులు కొర్రి అనిల్, ములిగె ప్రమోద్, జుబేర్, తిరుపతి, పవన్, నాగరాజు, ఆశీర్వాదం ఉన్నారు.

మండల కాంగ్రెస్‌లో పదవుల లొల్లి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22: కష్టకాలంలో పనిచేసిన సీనియర్లకు నామినేటెడ్ పదవులు మనస్పార్థాలు తెచ్చిపెడుతున్నట్లు కనిపిస్తున్నది. తాజాగా బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నామినేటెడ్ పదవులపై ఎవరికీ వారుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా ఏఎంసీ చైర్మన్ పదవీ బీసీ మహిళకు రిజర్వ్ ఖరారైన నేపథ్యంలో ప్రధానంగా ఇద్దరు సీనియర్ నాయకుల మధ్య పోటీ నెలకొన్నది. షేక్‌గౌస్ తన భార్య సాబేరాబేగం పేరును పరిశీలించాలని అధిష్టానాన్ని అభ్యర్థించినట్టు తెలిసింది. సీనియర్ నాయకుడు కావడం.. కేకే మహేందర్‌రెడ్డి అండదండలు ఉండడంతో దాదాపు ఆమె ఖరారైనట్టు తెలుస్తున్నది. బీసీల్లో సీనియర్ కార్యకర్త అయిన తన కుటుంబానికి అవకాశం ఇవ్వాలని పందిళ్ల లింగంగౌడ్ తన కోడలు పేరును పరిశీలించాలని కోరుతూ ఇదివరకే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసినట్లు తెలుస్తున్నది. తనకు అవకాశం కల్పించాలని గురువారం మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ పెట్టడంతో వర్గ విబేధాలు చోటుచేసుకుంటున్నట్లు కనిపిస్తున్నది.

ఘనంగా తీజ్ వేడుకలు

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి, ఆగస్టు 22: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు బుగ్గరాజేశ్వరతండా, కిష్టూనాయక్‌తండా, గుంటపల్లి చెరువుతండాల